# ఆకునూరి హసన్

# 'నీవు లేవు... నీ పాట వుంది!'

పెద్దగా శబ్దం చేస్తూ కదిలింది... అప్పటిదాకా స్టేషన్‌లో ఆగి ఉన్న గూడ్సు బండి.

చలం ప్రేమ లేఖలు చదువుతూ సిమెంట్ బెంచీమీద కూర్చుని ఉన్న హారిణి ఉలిక్కి పడి పుస్తకంలోంచి తలెత్తి చూసింది.

చిన్నగా వేగం అందుకుంటూ కీచుమని శబ్దం చేస్తూ వెళ్ళిపోతూ ఉంది గూడ్సు. స్టేషన్ మాస్టర్ తన రూమ్‌లోకి వెళ్ళిపోయాడు. ప్లాట్‌ఫాం నిర్జనంగా ఉంది. ఆంధ్ర రాష్ట్రానికి మారు మూల ఉన్న బలభద్రపురం హాల్ట్ స్టేషన్ అది. నిజానికి ఆ స్టేషన్‌కి ప్లాట్‌ఫారం కూడా లేదు. ట్రాక్ పక్కనే నాలుగు అంగుళాల ఎత్తులో నాపరాళ్ళు పాలు, కంకరతో ఎత్తుగా పోశారు. ప్రొద్దుట ఒకటి, సాయంత్రం ఒకటి... రెండు పాసింజర్ రైళ్ళు అక్కడ ఆగుతాయి. రోజంతా ఐరన్ ఓర్ మోసుకెళ్ళే నాలుగైదు గూడ్సు బళ్ళు తప్పితే అంతగా ట్రాఫిక్కూ ఉండదు.

కార్తీక మాసపు మొదటిరోజులు, సాయంకాలపు నీరెండ నీటవాలుగా పరుచుకుంది. ఇప్పుడిప్పుడే మొదలు పెట్టిన ఉత్తరపు చలిగాలికి వొత్తుగా పెరిగిన వరిచేలు మత్తుగా తలలూపుతున్నాయి. విసురుగా వీచిన గాలికి పచ్చగన్నేరు పూలు జలజలా రాలాయి. ఆకాశం నీలంగా, నిర్మలంగా ఉంది. పడమటి ఆకాశం నారింజ రంగులో మెరుస్తోంది. రెండు మబ్బులు ఒకదాంతో ఒకటి పోటీ పడుతూ పరిగెడుతున్నాయి. దూరంగా పొలాల్లో ఎవరో పాటలు పాడుతూ పని చేసుకుంటున్నారు.

లేతాకు పచ్చగా వెల్వెట్‌లాగా కదుల్తున్న పొలాల వైపు చూసింది హారిణి. దూరంగా నల్లగా కనిపిస్తున్న కొండలు ఏవో రహస్యాల్ని దాచుకున్నట్లుగా అనిపించాయి. కొన్ని క్షణాలపాటు అలాగే చూస్తూ ఉండిపోయిన హారిణి రైల్వే లైన్ పక్కన మైదానంలో ఆడుకుంటున్న ఆశ్రమ పాఠశాల పిల్లల కేకలతో దృష్టిని మరల్చుకుని పుస్తకంలో తల దూర్చింది.

"లోకానికి దారి చూపించే కాంతి, జీవితాన్ని కొత్త అందంతో నింపేవెలుగు... ఉత్త భ్రమే అయినా సరే, చివరి మలుపులో ఎవరూ లేరని నిశ్చయంగా ముందే తెలిసినా సరే నిరంతరం నా ఈ అన్వేషణకి, నిరీక్షణకి అంత మనేదే లేదు" అని చదువుతూ ఉండగా.

"ఎక్స్‌క్యూజ్ మీ" అనే కంఠం వినిపించింది.

పక్కకి తిరిగి చూసిన హారిణికి దాదాపు తన వయసే ఉన్న యువతి కనిపించింది. భుజానికి వేలాడే కలకత్తా సంచితో తెల్లచీరలో నిలబడిన దేవకన్యలాగా అనిపించింది.

"కొంచెం కూర్చోనిస్తారా?" నవ్వుతూ హారిణి కూర్చున్న బెంచీని చూపిస్తూ అంది.

"దాన్దేముంది కూర్చోండి" కొంచెం పక్కకి జరిగి, చెప్పింది హారిణి. భుజానికి వేలాడే కలకత్తా సంచిని బెంచీమీద పెట్టి కూర్చుంది ఆమె.

వెంటనే హారిణి వైపు తిరిగి అడిగింది.

"మీరు కూడా ట్రైన్ కోసమేనా?" అని

ఆ ప్రశ్నకి పెదవుల్ని సాగదీసి నవ్వింది హారిణి.

"టౌన్‌కేనాండీ మీరుకూడా?" మళ్ళీ అడిగిందామె.

ఒక్క క్షణం ఆగి చెప్పింది హారిణి "టౌన్‌కి కాదండీ"

"మరి..." కళ్ళలోకి చూసింది.

ఆమె చూపుల్ని తప్పించుకుంటూ మైదానంలోకి చూసింది హారిణి. రెల్లుపొదల మీద అటూ ఇటూ ఎగురుతున్న కొంగల్ని చూస్తూ.

"రిసీవింగ్‌కండీ. ప్యాసింజర్లో ఒకరు రావాలి" అప్రయత్నంగా చెప్పింది హారిణి

ఆ మాటలకి నవ్వింది ఆమె.

"సారీ అండీ. చెప్పడం మర్చిపోయాను. నా పేరు గీత. సెన్సెస్ తీయడానికి వచ్చానండీ. బలభద్రపురం, చుట్టు పక్కల పల్లెలు కేటాయించారు నాకు. ఇవాళే మొదలు పెట్టాను. రేపు, ఎల్లుండి. ఈ జనాభా లెక్కలున్నాయి చూశారూ. అబ్బ! విసుగండీ. పదేళ్ళకోసారి ఎన్ని రెట్లు పెరిగాయో చూసుకోవడమే గానీ... పెరగకుండా చేద్దామని ఒక్కళ్ళూ అనుకోరుకదా. ఏవండీ ఎక్కువగా మాట్లాడేస్తున్నానా?" మాటలు ఆపి హారిణిని అడిగింది.

బదులుగా నవ్వింది హారిణి.

"ఈ ఊరేనా మీది. ఇక్కడ ఏం చేస్తుంటారండీ బాబూ. ఈ పల్లెటూళ్ళో?" మళ్ళీ అడిగిందామె.

"ఇక్కడి ఆశ్రమపాఠశాలలో టీచర్ని" చెప్పింది హారిణి.

ఇద్దరూ మీటర్‌గేజ్ పట్టాలమీద కొచ్చి వాలిన గోరింకల గుంపుని చూస్తూ ఉండిపోయారు.

"ఇంతకీ అడగడం మర్చిపోయానండీ.



"మీరేమీ అనుకోకపోతే ఒక ప్రశ్న" హారిణిని అడిగింది ఆమె.

"అనుకునేదే ముంది అడగండి" చెప్పింది హారిణి.

"ఏమీ లేదండీ. రైల్లో రాబోతోంది మీవారు కదూ" అడిగింది.

రివ్వున చలిగాలి వీచింది. హారిణి శరీరం సన్నగా ఒణికినట్లయింది.

రెండు క్షణాల విరామం తర్వాత చెప్పింది "ఆ! అవును"

"ఆయన ఏం చేస్తుంటారు" మళ్ళీ అడిగిందామె.

"ఆయన?... ఆయన ఆర్మీలో కల్నల్. రెండు నెలల సెలవు మీద వస్తున్నారు" బదులిచ్చింది హారిణి. అలా చెబుతున్నప్పుడు ఆమెకి తెలీకుండానే గొంతు సన్నగా కంపించినట్లయింది.

"ఓ! కల్నల్ గారన్నమాట... ప్చ్ పాపం. అంతపెద్ద ఆర్మీ ఆఫీసర్ కీ ఈ బలభద్రపురం పాసింజర్ బండి ఎక్కకతప్ప లేదన్నమాట. "పెద్దగా నవ్విందామె.

హారిణికూడా పల్చగానవ్వి, సౌత్ కాబిన్ దగ్గర వెలుగుతున్న ఎర్రసిగ్నల్ లైట్స్ చూస్తూ ఉండిపోయింది. లోకంలోని మనుషుల్లో రెండు రకాలవాళ్ళు. ఎక్కువగా మాట్లాడేవాళ్ళు, తక్కువ మాట్లాడేవాళ్ళు ఉన్నారనుకుంటే ఆమె మొదటిరకం. తనరెండో రకం అనిపించింది హారిణికి.

దూరంగా చెట్టుకింద ఎవరో [illegible] జామపళ్ళని ఒక్కొక్కటిగా లెక్కపెడుతున్నారు. ఎ.ఎస్.ఎమ్. రూమ్‌కి దూరంగా చెక్క బెంచీ మీద కూచుని బీడీ వెలిగిస్తున్నాడు సిగ్నల్ మేన్.

"అబ్బా, ఏం [illegible]బాబూ. [illegible]

విలేజెస్‌లో క్షణం ఉండలేం. పలకరించే దిక్కుండదు. మీరు ఎలా ఉంటున్నారోగానీ. హేట్సాఫ్ మీకు. అయినా ప్రకృతిని చూస్తూ ఎంతసేపని ఉండగలం. హారిబుల్'' చేతుల్తో అభినయిస్తూ చెప్పింది ఆమె.

చదువుతున్న పుస్తకాన్ని మడిచి ''ఏమన్నారు'' అంది హారిణి.

ఇంతకీ ఏం పుస్తకం అది'' అని ఆమె అంటుండగా అంతలో ప్యాసింజర్ ట్రైన్ గంట కొట్టాడు ఎస్.ఎమ్.

''హమ్మయ్య, రైలన్నా కరెక్ట్‌టైమ్‌కి వస్తోంది. బతికాం'' అంది ఆమె. ఇంకో అయిదు నిమిషాలకి రైలొచ్చింది.

గీత భుజానికి తగిలించుకుని,

''వస్తానండీ... ఏ పెట్టెలో ఉన్నారో మీ కల్నల్‌గారు. ఇంకో రెండు మూడ్రోజులు ఈ దిక్కుమాలిన బలభద్రపురానికి రాకతప్పదు. మీ స్కూల్ కి ఓసారి వస్తాలెండి'' అంటూ ఎదురుగా వచ్చి ఆగిన పెట్టెలోకి ఎక్కింది గీత అనబడే ఆమె.

పుస్తకం చేత్తో పట్టుకుని, వెనక భోగీల వైపు నడిచింది హారిణి.

మామూలుగానైతే... ఏ ఇద్దరో ఆస్టేషన్లో దిగేవారు. కానీ ఆరోజు మాత్రం, ఒక్కరంటే ఒక్కరుకూడా దిగలేదు.

స్టేషన్‌మాస్టర్ విజిల్ వేసి జండా ఊపడంతో ట్రైన్ బయల్దేరింది.

హారిణి అక్కడే నిలబడిపోయింది. ఒక్కొక్క పెట్టె దాటుతూ... ట్రాక్ మీద గమ్మత్తయిన శబ్దం చేస్తూ... వెళ్ళిపోతూ ఉంది రైలు. చివరి పెట్టెవెనక వెలుగుతున్న ఎర్రలైటుని చూస్తూ మలుపు తిరిగి, కనుమరుగయేంత వరకూ అలా నిలబడిపోయింది.

అప్పుడామె ముఖంలో ఎలాంటి భావమూ ప్రతిఫలించలేదు.

మసకచీకటి చిన్నగా అల్లుకుంటోంది. స్టేషన్‌లో, ఊళ్ళో దీపాలు వెలిగాయి. బాటలో ఇళ్ళకి తోలుకెళ్తున్న గొర్రెలు అరుస్తున్నాయి.

చిన్నగా ఇంటి దారి పట్టింది హారిణి.

* * * *


ఆ మర్నాడు నిన్నటి సమయానికే, ఆదే బెంచీలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్న హారిణి భుజం మీద చిన్నగా తడుతూ.

''హలో'' అంది గీత.

''ఓ! మీరా?? రండి'' పక్కకి జరిగింది హారిణి.

''ఇదేంటి? ఒక్కరే కూర్చుని ఉన్నారు. అయినా, అసలు మీరు ఇక్కడ నిన్నటి లాగే ఉంటారని నేను అస్సలు ఊహించలేదు సుమండీ... మీ కల్నల్‌గారితో కబుర్లు స్వీట్‌నథింగ్స్ చెబుతూ... ఇంట్లోనే ఉంటారనుకున్నాను. వాటెవర్ ప్రయిజ్ - ఇంతకీ ఏరీ మీవారు?...'' అడిగింది గీత చుట్టూ వెతుకుతూ.

గీత కళ్ళలోకి చూసి నవ్వును తలదించుకుంది హారిణి. ఆమెకి ఏం సమాధానం చెప్పాలో అర్థం



## రెండు క'పూర్' ఫ్యామిలీస్'

రాజ్ కపూర్ లైట్ బోయ్ నుండి ఎదిగిన తన వంశమంతా కూర్చొని తినగలిగేంత సంపాదించాడు.

మరో కపూర్ ఫ్యామిలీ అయిన బోనీ కపూర్, అనిల్ కపూర్లుకూడా బీదరికం నుండే వచ్చారు. ఇద్దరూ ఒకే షూమేకు తిరిగేవారట. ఒకరు బయటకెళ్తే మరొకరు రూంలో ఉండేవారు.

ఇలా ఓ సారి బోనీ కపూర్ పార్టీకి అటెండయితే బోనీ షూ చూసి అందరూ నవ్వార్ట. కారణమేమిటంటే ఆ షూ పైనంతా ఊడిపోయి ఉంది.

ఈ రెండు ఫ్యామిలీలు కిందనుండి పైకొచ్చినా, పైకొచ్చిన తరువాతే వీరిద్దరి మధ్యా నిప్పుగడ్డి వేస్తే భగ్గుమంటోంది.



## అతి తెలివి

హేమ అతి తెలివైనది. ఒకరోజు గుడికి వెళ్ళి దేవుణ్ణి ఇలా ప్రార్థించింది.

''దేవుడా! నాకేం వద్దుగాని మా నాన్నకి ఓ అల్లుడిని చూసి పెట్టు...'' అని.

అంతే. కొన్ని రోజుల్లోనే వాళ్ళ చెల్లికి పెళ్ళయ్యింది.

సలీమ్ అహ్మద్, తుని

కావట్లయిపోయింది. స్లీపర్ల మధ్య గాలికి ఊగుతున్న పచ్చిపూలవైపు చూస్తూ...

''ఆయన... నిన్నరాలేదండీ'' అంది.

''అరెరె... బిగ్ డిసప్పాయింట్‌మెంట్... పోనీ... ఇవాళగానీ వస్తారేమో'' అంది గీత.

''అవును. అందుకే ఇవాళ మళ్ళీ వెయిట్ చేస్తున్నాను.'' అంది హారిణి.

''నిజమేలెండి. ఎక్కణ్ణించో, ఈ మారుమూలకి రావాలంటే ఒకరోజన్నా ఆలశ్యం కాకుండా ఎలా ఉంటుంది లెండి...'' అంది ఆమె.

సంచిలోంచి బాక్స్‌తెరిచి, వేరుశెనగ పప్పు తీసి చేతిని హారిణి వైపు చాస్తూ,

''తీసుకోండి. కాసేపు కాలక్షేపం'' అంది గీత.

''హో థ్యాంక్స్! ప్లీజ్... వద్దండీ'' వారించింది హారిణి.

''సరే! మీ ఇష్టం''

కాసేపు ఎవరి ఆలోచనల్లో వాళ్ళు ఉండిపోయారు.

పట్టాల మీద నిలబడి ఏదో పిట్ట అరుస్తోంది. ఆకాశంలో ఒక్క మబ్బు తునక కూడా లేదు. నిన్నటికంటే తొందరగా చీకటి పడుతూ ఉంది. కొంగలు దక్షిణ దిక్కుగా ఎగురుకుంటూ వెళ్తున్నాయి. చలిగాలి రివ్వున కొడుతుంది.

ఇంతలో మలుపులో రైలు రావడం కనిపించింది.

''అరె! గంట ఎప్పుడు కొట్టారు? వినిపించలేదు... లేక మనమే వినిపించుకోలేదా?'' అంటూ హడావుడిగా లేచింది గీత, ''వస్తానండీ. రేపుకలుద్దాం. మీ వారిని కూడా తీసుకురండీ'' అంటూ ఎదురుగా వచ్చి ఆగిన పెట్టెలోకి ఎక్కింది.

నిన్నటిలాగే వెనకవైపుకి నడిచింది హారిణి.

చివరి పెట్టెనుండి ఎవరో సూట్‌కేసులూ, హోల్డాలూ దింపుతున్నారు.

ఒక్కసారిగా హారిణి గుండెజల్లు మంది. అక్కడే ఆగిపోయింది.

ఎవరో ఇద్దరు... భార్యాభర్తలు. బహుశా కరణంగారి బంధువు లేమో. కరణంగారి పాలేరు వాళ్ళ సామాన్లు మోసుకుని వెళ్తున్నాడు.

హారిణికి ఎందుకనో దిగులుగా అనిపించింది. కళ్ళు చెమ్మగా అయాయి. చెప్పాపెట్టకుండా సెలవు తీసుకునే యవ్వనంలాగే రైలు ఎప్పుడు వెళ్ళిపోయిందో తెలీనే లేదు.

* * * *

ఆ రోజు రాత్రి ఒంటరిగా ఇంటోకూచుని స్కూలు పిల్లల పేపర్లు కరెక్ట్

చేస్తున్న హారిణికి సాయంత్రం స్టేషన్ నించి వచ్చాక ప్రిన్సిపాల్ పంపించిన లెటర్‌గుర్తొచ్చింది.

కుర్చీలో కూర్చొని లెటర్ తెరిచింది. బెజవాడలో ఉన్న అన్నయ్య దగ్గర్నుంచి.

"అంత మారుమూల పల్లెలో ఒక్కదానివే ఎంతకాలం ఉంటావు. తల్లీతండ్రి పోయాక చెల్లెలి బాధ్యత వదిలించుకున్నాడని నాకు పేరు తెస్తున్నావా? అయినా, పోయిన వాళ్ళతో పాటే మనమూ వెళ్ళగలమా? ఏమన్నా అంటే రవిని మర్చిపోలేక పోతున్నానంటావ్. ఆ రోజు లధక్‌కి వెళ్తున్నప్పుడు రవికి ఇచ్చిన మాట... ఎలాంటి దిగులూ లేకుండా ఎప్పుడూ నవ్వుతూ ఆనందంగా ఉంటానన్నది మర్చిపోయావా? ఎన్నేళ్ళని అలా ఒంటరిగా ఉండగలవు. నీ వయసేం మించిపోయిందని. నీకు తగిన వ్యక్తినే చూస్తాను. మళ్ళీ పెళ్ళి చేసుకో. నా మాట మళ్ళీ ఒకసారి ఆలోచించు. ఈసారైనా సంక్రాంతి సెలవులకి తప్పక రమ్మని మీ వదిన, పిల్లలు మరీ మరీ చెపుతున్నారు. నీ క్షేమాన్ని కోరుకునే...

అన్నయ్య
మహేష్

చిన్నగా నిట్టూర్చి లేచి వెళ్ళి కిటికీ లోంచి బయటికి చూసింది.

కార్తీక పున్నమి నాటి వెన్నెల పువ్వుపువ్వులా పరుచుకుంది. దూరంగా కొండలు వెన్నెల్లో మెరుస్తున్నాయి. పక్కనే ఉన్న హాస్టల్లో కూడా అందరూ నిద్రోయినట్లున్నారు. అంతా నిశ్శబ్దంగా ఉంది. ముక్కాలు కంచెని ఆనుకుని ప్రవహించే పంట కాలువ గలగల మని శబ్దం చేస్తోంది. ఉండుండి ఏదో పక్షి కూత నిశ్శబ్దాన్ని చీల్చుకుని వినిపిస్తోంది.

నవ్వుని ఆర్మీడ్రెస్‌లో రవి కళ్ళముందు మెదిలాడు.

మంచం పక్కన టేబుల్‌మీద ఫొటో స్టాండ్‌లో నవ్వుతూ తననే చూస్తూ ఉన్నరవి. మెరిసే ఆకళ్ళు ఇప్పటికీ తన జీవితంతోపాటే ఇంకా వదలక అంటిపెట్టుకుని ఉన్నట్లుగా ఆమెకి అనిపించింది.

అల్మారాలోంచి లక్కాభరిణ తీసింది.

అందులో నాలుగు మడతలుగా పెట్టబడిన కాగితం... దాదాపు ఏడాది క్రితం రవి లధక్ నించి తనకి వ్రాసిన చివరి ఉత్తరం. మడతలు విప్పింది.

"హారిణీ... నా ప్రాణమా... ఎలాగున్నావు నీ ఏకాంతంలో. ఇప్పుడు రాత్రి ఒంటిగంట... నిద్రరాక దెయ్యం మల్లే కూచుని నీకురాస్తున్నా, చలిగాలి టెంట్లమధ్య సన్నాయి చేస్తోంది. మంచుకొండలమీద వెన్నెల వింతగా మెరుస్తోంది.



## 'మాధురీ సంజయ్ పెళ్ళి కాదు'

మాధురీ, సంజయ్‌దత్‌ల ప్రణయం అరెస్ట్‌తో ముగిసింది. పెళ్ళివరకూ రాకుండా ఆగింది. కానీ ఖల్‌నాయక్ దర్శకుడు సుభాష్‌ఘయ్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో మాధురీని సంజయ్ పెళ్ళిచేసుకోడని బల్లగుద్ది మరీ చెప్తున్నాడు.

మాధురీ తెలివైంది. ఆమె 70వ ఏటలో కూడా తనతో ఉండే వ్యక్తినే పెళ్ళాడులోంది కానీ, రిచాదత్‌లా తను కాకూడదనుకుంటోంది.

ఇక సంజయ్ విషయానికొస్తే సంజయ్‌కి పెళ్ళికాక ముందే ఎన్నో ఎఫైర్లుండేవి. కానీ పెళ్ళిమాత్రం 'రిచా'నే కోరిచేసుకున్నాడు, కారణం 'ప్రేమ'. ఈ ప్రేమ రిచాని ఆమె జీవితాంతం 'రిచా దత్'గానే ఉంచుతుంది తప్ప రిచాశర్మగా మిగల్చదు." అని విశ్లేషించాడీ దర్శకుడు.

నీకు వేలమైళ్ళ దూరాన, ఎక్కడో కొండల్లో, లోయల్లో ఈ క్యాంప్‌లో... ఒనాటొక టెంట్‌లో కూచుని... నువ్వు ఇప్పుడేం చేస్తున్నావో? అని నీగురించే ఆలోచించడం... అద్భుతంగా అనిపిస్తోంది.

ఆ రోజు గుర్తుందా? మనం ఇద్దరం గోదారి లంకల్లోకి షికార్లు వెళ్ళడం. అలిసే దాకా ఈతకొట్టి, ఎండలో బంగారంలా మెరిసే ఇసకలో... ఒకళ్ళని ఒకళ్ళం ఆసాంతం ఆనుకుని ఆకాశంలోకి చూస్తూ... కలలు కంటూ పడుకోవడం... ఎక్కణ్ణుంచో రెండు గోరింకలు మన మీద కాసేపు వాలడం... అన్నీ గుర్తున్నాయా? ఆ సాయంత్రం గుడి వెనక మామిడి తోపులో మనం చెప్పుకున్న కబుర్లూ... ఇప్పటికీ ఆరోజు అనుభవించిన నీమెత్తని పెదిమల మాధుర్యం నాహృదయాన్ని ఇంకా తీయగా కాలుస్తూనే ఉంది. చలికి పగిలిన నా పెదాల మీద ఆనాటి నీ వెచ్చటి పెదిమల స్పర్శ ఇలా అంటిపెట్టుకునే ఉన్నట్లుంది.

నాకు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి దిగుళ్ళూ లేకుండా ఆనందంగా నవ్వుతూ ఉన్నావనుకుంటాను. ఇప్పట్లో సెలవు దొరికేటట్లు లేదు. ఒకవేళ దొరికితే ఇంకో ఆరునెలల లోపుగా నీ ముందు ఉంటాను. పుస్తకాలు చదువుతున్నావా? నువ్వు నాకు ఇచ్చిన 'అమృతం కురిసిన రాత్రి' పుస్తకం భద్రంగా ఉంది. అందులో సైనికుడి ఉత్తరం లాగే...

సెలవ్. ఎన్నాళ్ళకో మరి.
చలి గుండెల మీద కత్తిలా దిగింది.
నీ రూపం దేహానికి వెచ్చగా తగిలింది.
వెచ్చటి ముద్దులతో

నీ
రవి


అంతే ఆ ఉత్తరమే ఆఖరు. అది అందిన వెల లోపే ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ నించి వచ్చిన టెలిగ్రాం అందింది. ఆ తర్వాత ఆర్మీ ఛీఫ్‌నించి వచ్చిన సానుభూతి లేఖ, ప్రభుత్వం ఇచ్చిన శౌర్య పతకం, తను వెళ్ళేటప్పుడు ఇచ్చిన 'అమృతం కురిసిన రాత్రి' పుస్తకం, రవి యూనిఫారం, డైరీ, పెన్... ఇవి... రవి జ్ఞాపకాల్తో పాటే నిర్జీవంగా మిగిలాయి... చివరికి.

ఆ తర్వాత రెండు నెలలకే బలభద్రపురంలోని గవర్నమెంట్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో టీచర్‌గా పోస్టింగ్స్ వచ్చాయి. వెంటనే రవి జ్ఞాపకాల నించి, దుఃఖం నించి, ఒంటరి తనం నించి బయట పడదామని... కొత్త పరిసరాల్లోకి, గత జీవిత విషాద స్మృతుల్ని గుర్తుచేసే మనుషులే లేని మారుమూలకి వచ్చేసింది తను.

ఇప్పటికీ రవి... లధక్‌లోనే ఉన్నట్లుగా, సెలవు తీసుకుని తనకోసం వస్తున్నట్లుగా అనిపిస్తుంటుంది. అంతా భ్రమ అని తెలుసు. కానీ... రవి ఈ లోకంలో లేడు. అనే వాస్తవాన్ని తన మనసు ఇంకా ఎందుకు జీర్ణించుకోలేక పోతోంది?

ఆవేళ స్టేషన్‌లో మిలటరీ కంపార్ట్‌మెంట్ లోంచి చేతులూపుతూ కనుమరుగయిన రవి రూపమే కళ్ళముందు కదుల్తోంది.

ముఖ్యంగా... ఇక్కడిప్రకృతిని. ఈ



**ఏం చేస్తాడు?**

"రోజూ మా నాన్న చుట్టూ మా ఇంటిచుట్టూ వందలమంది తిరుగుతారు తెలుసా"

"అబ్బా! మీ నాన్న ఏం చేస్తాడేం"

"ఊరినిండా అప్పులు చేస్తుంటాడు."

ఆ!...

శ్రీ అనీ, నాగినేనిప్రోలు

## సాయిలీల





షిర్డీలో ఓ రోజు పెద్ద తుఫాను వచ్చింది. వర్షము ఎడతెరిపి లేకుండా ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా కురుస్తోంది. భయంకరంగా పెనుగాలులు వీస్తున్నాయి. వాతావరణమంతా భీభత్సముగా ఉంది. షిర్డీలోని ప్రజలందరూ ప్రాణభయంతో ఏం చెయ్యాలో దిక్కుతోచక ఉన్నారు. అందరూ ఒకచోట చేరారు. ఈ వర్షం, ఈగాలి ఇలాగే ఉంటే ఇళ్ళన్నీ కూలిపోతాయి. ఆ ఇళ్ళకింద పడి మనం సమాధి అయిపోతాం అని అంతా భయపడుతున్నారు. కానీ ఏం చెయ్యడానికీ దిక్కుతోచడం లేదు.

ఆ సమయంలో ఓ వ్యక్తి అందరితో ఇలా అన్నాడు "ఈ వర్షం ఈగాలి ఇలాగే ఉంటే చివరికి మన ప్రాణాలు కూడా దక్కవు. ఈ ప్రళయం ఆగాలన్నా, మన ప్రాణాలు దక్కాలన్నా ఆ సాయి కన్నా దిక్కెవరూ లేరు. మనం అందరం ద్వారకామయికి వెళ్ళి ఆ సాయినే కాపాడమని వేడుకుందాం" అన్నాడు.

అందరూ అతని మాటతో ఏకీభవించారు. ద్వారకామయిని చేరారు. ద్వారకామయి మొత్తం షిర్డీ ప్రజలతోనూ పశుపక్ష్యాదులతోనూ నిండిపోయింది. ప్రజలందరూ "ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి" అంటూ భజన చేస్తూనే తమని రక్షించమని దీన వదనంతో బాబాని వేడుకున్నారు. జంతువులన్నీ కన్నీరు కారుస్తూ బాబాకేసి దీనంగా చూస్తున్నాయి. ఆ పరిస్థితి చూసిన బాబా మనసు కరిగిపోయింది.

వెంటనే బాబా ద్వారకామయి నుంచి బయటకు వచ్చి ఆకాశం కేసి చూస్తూ "చాలు... చాలు... చాలు నీకోపం ఇక చాలించు, శాంతించు" అని కోపంగా అరిచారు.

బాబా అలాఅన్న కొద్ది సేపటికే బాబా ఆజ్ఞను శిరసావహించి వర్షం, గాలి, మెరుపులు, ఉరుములు తగ్గి వాతావరణం ప్రశాంతంగా మారిపోయింది. అది చూసిన షిర్డీ ప్రజలంతా పంచభూతాలను తన ఆధీనంలో ఉంచుకున్న బాబాకి ఏదీ అసాధ్యం కాదని తెలుసుకున్నారు. ఓసాయి శ్రీ సాయి జయ జయ సాయి అంటూ ఆనందంగా భజన చెయ్యడం మొదలు పెట్టారు. ...బి. సీతాకామేశ్వరి

కొండల్ని, పచ్చిక మైదానాల్ని, చిన్న చిన్న లోయల్ని, పొలాల అందాల్ని పంటకాలువల్ని, అందమైన సాయంత్రాలని చూస్తున్న కొద్దీ... రవి జ్ఞాపకాలు కొత్త జీవనం నింపుకుని నూతనోత్తేజంతో ప్రజ్వలించిపోతాయ్. ఒక్కొక్కసారి రవి నిజంగానే వస్తాడేమో!... అనే ఊహ... కానీ... ప్స్!!

అన్నయ్య రాసినట్లుగా మళ్ళీ పెళ్ళి చేసుకోవాలంటే... రవిని పూర్తిగా మర్చిపోయినప్పుడు మాత్రమే సాధ్యపడుతుంది. రేపు అన్నయ్యకి, కొన్నాళ్ళాగి ఏ విషయమూ చెబుతానని రాయాలి... అనుకుంది హారిణి. మంచం మీద పడుకుని కళ్ళు మూసుకుంది.

జీవితం... ఎంతోగాఢమయింది. విచిత్రమయింది. నిగూఢమయింది. చిన్న చిన్న విషయాల్లో ఎంతో ఆనందాన్నిస్తుంది. కారణం లేకుండానే ఎంతో బాధపెడుతుంది.

* * * *

మర్నాడు సాయంత్రం స్టేషన్లో... అదే బెంచీమీద కూచొని ఉన్న హారిణికి చేతులూపుతూ.

"వస్తానండీ, జవాభాలెక్కలు పూర్తయ్యాయి. మళ్ళీ బలభద్రపురం ఫో అకేరాను. కానీ, మిమ్మల్ని మాత్రం మర్చిపోలేను. ఐ లైక్ యు సోమచ్. ఇవాళైనా కల్నల్‌గారు రావాలని కోరుకుంటున్నాను. ఎప్పుడో ఒకరోజు మళ్ళీవస్తానండి మీకోసమే. మీరు, కల్నల్‌గారు మంచి ఆతిథ్యం ఇవ్వాలి నాకు..." అని చెబుతూ రైలెక్కింది గీత.

ఆ రోజుకూడా ... ఆ మారుమూల పల్లెలో ఎవరూదిగలేదు. రైలు భారంగా వెళ్ళిపోయింది.

నిర్మానుష్యమైన స్టేషన్‌లో హారిణి ఒంటరిగా మిగిలిపోయింది. గతస్మృతులు తలల్లో... అనుభూతుల్లో.

* * * *

సాయంకాలం నీరెండ నేలమీద ఏటవాలుగా పరుచుకుంది.

పెద్దగా శబ్దం చేస్తూ కదిలింది అప్పటిదాకా స్టేషన్‌లో ఆగిఉన్న గూడ్సుబండి.

సిమెంట్ బెంచి మీద కూర్చొని పుస్తకం చదువుకుంటున్న హారిణి,

"ఎక్స్‌క్యూజ్ మీ" అన్న పిలుపు వినిపించి పక్కకి చూసింది.

ఎవరో సాతికేళ్ళు దాటిన యువతి... నిలబడిఉంది.

"కొంచెం కూర్చోనిస్తారా?" అని అడుగుతూ బెంచిమీద హారిణి పక్కన కూర్చుంది. భుజానికి వేలాడుతున్న వ్యానిటీబ్యాగ్‌నీ, చేతిలోని ఫైళ్ళనీ బెంచి మీద పెట్టింది.

ఆమెని క్రీగంట చూసింది హారిణి. నీలంరంగు వాయిల్ చీరలో, సాదాగా, ఒకరకమైన అమాయకంగా కనిపిస్తోందామె.

బెంచిమీది ఫైళ్ళని తీసి ఒళ్ళో పెట్టుకుని తెరవబోతూ హారిణివైపు చూసి అడిగింది ఆమె "మీరుకూడా ట్రైన్‌కోసమేనాండీ?" అని.

అప్రయత్నంగా, అసంకల్పితంగా ఊసింది హారిణి.

"బెల్ కొట్టారా?" మళ్ళీ అడిగింది.

"లేదు" చెప్పింది హారిణి.

"నేను టౌన్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్నానండీ. ఇవాళ ఇక్కడికి క్యాంప్‌మీద రావాల్సి వచ్చింది. మీరు? మీరు కూడా టౌన్‌కేనా?" మళ్ళీ అడిగిందామె హారిణి ముఖంలోకి చూస్తూ.

చూపుల్ని దూరంగా కనిపిస్తున్న కొండలవైపు నిలిపింది హారిణి. తర్వాత చెప్పింది "కాదండీ, ట్రైన్‌లో ఒకరు రావాలి. రిసీవ్ చేసుకోడానికొచ్చాను.

చెప్పాక ఇక మాటల్ని సాగించేది లేదన్నట్లుగా చేతిలోని 'అమృతం కురిసిన రాత్రి' పేజీల్లో చూపుల్ని, హృదయాన్ని నిలిపింది.

అక్షరాలవెంట కళ్ళు పరిగెత్తాయి...

"నువ్వు లేవు. నీ పాట ఉంది. నా లోపల. ఆరిన కుంపటిలో వెలుగుతున్న ఒకే ఒక స్ఫులింగ్ని కణంలాగా. నీ పాట ఒక్కటే... నిజంలాగా... నిర్మలమైన గాలి లాగా. నిశ్శబ్దతీరాన్ని పలకరించే శుక్తిగత మౌక్తికంలాగా...

నువ్వు లేవు. నీ పాట ఉంది"

కార్తీక మాసపు చలిగాలి రివ్వున వీస్తోంది.

భుజాల చుట్టూ చీరె చెంగు కప్పుకుని, పుస్తకంలోంచి తలెత్తి చూసింది హారిణి. ఆమెకళ్ళు సంజ ఎరుపులో వింతగా కనిపిస్తున్న ఆకాశంలోకి, గాలికి ఊగుతున్న వరిచేలలోకి తదేకంగా చూస్తున్నాయి.

ప్యాసింజర్ ట్రైన్‌కి ఇంకా గంట కొట్ట లేదు.

రైల్వే ట్రాక్ పక్కని కరెంట్ తీగల మీద పేరు తెలీని పక్షి కూచొని ఒంటరిగా పాడుకుంటోంది.

□□